సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం 11 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 224
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## నోటీసులు ఇచ్చాకే తొలగింపు

### ముందస్తు నోటీసు జారీచేశాం
### ఓటరు లిస్టుపై సుప్రీంకు తెలిపిన ఈసీ

ముందస్తు నోటీసు జారీ చేయకుండా బిహార్ ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఏ ఓటరు పేరును తొలగించబోమని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. చట్టం ప్రకారం, ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చని వ్యక్తుల పేర్ల ప్రత్యేక జాబితాను తయారు చేయడం లేదా పంచుకోవడం

మిగతా 2 లో..



## 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రచారం

ఓటు చోరీ అంశంపై వెబ్ పేజీ ప్రారంభం

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై దేశవ్యాప్త ప్రచారానికి హస్తం పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఒక వెబ్ పేజీని ప్రారంభించింది. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఆ వెబ్ పేజీలో రిజిస్టర్ చేసుకోవాలని దేశ ప్రజలను

మిగతా 2 లో..

# ముంపు తగ్గించండి

## వరద సమస్యకు శాయశక్తులా కృషి

- ప్రజా సమస్యలపై గతంకంటే వేగంగా స్పందిస్తున్నాం
- నగరంలో ఆకస్మికంగా భారీ వర్షాలు పడుతున్నాయి
- అందరూ ఒకేసారి రోడ్లపైకి రావడంతో మరింత సమస్య
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రేవంత్ రెడ్డి





గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇతర అధికారులతో కలిసి అమీర్ పేట్, మైత్రీవనం ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మైత్రివనం దగ్గరలోని గంగుబాయి బస్తీలో పర్యటించి బస్తీవాసులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు రేవంత్ రెడ్డి. బస్తీవాసులు తమ సమస్యలను రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు. వరద వల్ల రాత్రంతా మెలకువతోనే ఉన్నామని

మిగతా 2 లో..

## ఆపరేషన్ సిందూర్‌లో చెస్ ఆడాం

- శత్రువు తదుపరి కదలికలపై గ్రే జోన్
- చాలా మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం
- చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ద్వివేది



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఒక కొత్త అధ్యాయమని తెలిపారు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. నిఘా నేతృత్వంలోని జరిగిన ఆపరేషన్ అదని చెప్పారు. భారత్ చురుకైన

మిగతా 2 లో..

## అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిలో భారత్ టాప్

- ఎలక్ట్రానిక్స్ మార్కెట్‌లో భారత్ ది కీలక పాత్ర
- ఫోన్ల తయారీలో మెరుపు వేగంతో పురోగతి
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



అమెరికాకు అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిదారుగా భారత్ అవతరించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ ఫోన్ల తయారీదారుగా మన దేశం ఉందన్నారు. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ మార్కెట్‌లో భారత్ పాత్ర నానాటికీ పెరుగుతోందని పేర్కొన్నారు. ఆదివారం రోజు బెంగళూరులో మెట్రో ప్రాజెక్టుల పనుల ప్రారంభోత్సవంలో రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రసంగించారు. గత 11 ఏళ్లలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఉత్పత్తి 6 రెట్లు పెరిగిందని ఆయన చెప్పారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం విలువ రూ.12 లక్షల కోట్లకు చేరిందన్నారు.

మిగతా 2 లో..

# ఆపరేషన్ సిందూర్‌కు దేశీయ సాంకేతికత

- భారత్ విజయం వెనుక అదే రహస్యం
- కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయి
- మేక్ ఇన్ ఇండియా కూడా దోహదపడింది
- ప్రపంచంతో భారత్ పోటీ పడుతోంది
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



'ఆపరేషన్ సిందూర్' విజయం వెనుక భారతీయ సాంకేతికత, మేక్ ఇన్ ఇండియా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశీయ టెక్నాలజీ, మేక్ ఇన్ ఇండియా కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా ప్రపంచం మొదటిసారిగా భారతదేశం తాలుకా కొత్త ముఖాన్ని చూసిందని, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడంలో దాని సామర్థ్యాన్ని

మిగతా 2 లో..

## నేడు పార్లమెంటు ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు

### ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మలా సీతారామన్

కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 11 సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లు గురించి చాలా చర్చ జరుగుతోంది. బిల్లుకు సంబంధించి ఏర్పడిన సెలెక్ట్ కమిటీ కొత్త ఆదాయపు పన్ను

మిగతా 3 లో..





# 60 వేల ఎకరాలకు సాగునీరే లక్ష్యం

- గత ప్రభుత్వం కమీషన్ల కోసమే ప్రాజెక్టులు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన మంత్రులు



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని వంగవీడు గ్రామంలో రూ.630 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పశుసంవర్థక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సాగు నీటిని సమృద్ధిగా అందించేందుకు, ఈ ప్రాజెక్ట్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి

మిగతా 3 లో..

## తుర్కియేలో భారీ భూకంపం

- రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదైన తీవ్రత
- భూకంపంతో కుప్పకూలిన 16 భవనాలు

వాయువ్య తుర్కియేలో ఆదివారం సాయంత్రం భారీ భూకంపం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా ఒకరు మృతి చెందగా, మరో 29 మంది గాయపడ్డారు. భూకంప తీవ్రతకు 16 భవనాలు కుప్పకూలినట్లు తుర్కియే అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయ వెల్లడించారు. దేశంలోని అతిపెద్ద నగరమైన ఇస్తాంబుల్‌తో సహా పలు

మిగతా 3 లో..

# దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- సామాన్య కార్యకర్తగా బీజేపీలో పనిచేస్తా
- కేటీఆర్ నాకంటే పెద్దోడు కాదు
- అనుభవం లేదు.. గ్రామాల్లో తిరగనివ్వను
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విమర్శ
- బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కీలక నేత

మిగతా 3 లో..



## హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం..

- ఉరుములు, మెరుపులతో కూడా భారీ వర్షం
- పలు జిల్లాల్లోనూ కుండపోతగా వాన
- మరో మూడు రోజులు వర్షాలే..!
- పలు 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్



హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విరామం లేకుండా ప్రతి రోజు కురుస్తున్న వర్షం ఆదివారం కూడా కురిసింది.

మిగతా 3 లో..

# సంపాదకీయం

## నివేదికలపై పాలకుల పక్షపాత వైఖరి

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మరిస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడుతున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# ముంపు తగ్గించండి

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు వివరించారు. బుద్ధనగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను రేవంత్ రెడ్డి పరిశీలించారు. వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వరదనీరు నిలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. హైదరాబాద్ లో భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ వరద సమస్య పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై గతంకంటే వేగంగా స్పందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయచర్యలు చేపడుతోందన్న పొన్నం ప్రభాకర్ ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నగరంలో ఆకస్మికంగా భారీ వర్షాలు పడుతున్నాయని, వర్షం తగ్గగానే అందరూ ఒకేసారి రోడ్లపైకి రావడంతో సమస్య పెరుగుతోందని అన్నారు. ఆఫీసుల నుంచి అందరూ ఒకేసారి కాకుండా కొంత గ్యాప్ తీసుకుని రోడ్లమీదకు వస్తే మంచిదని సూచించారు. ప్రజలు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించుకుంటే మంచిదని పొన్నం ప్రభాకర్ అన్నారు. పదేళ్లుగా జీహెచ్ఎంసీలో సమస్యలు ఎక్కడికక్కడ



పేరుకుపోయాయని వివరించారు. వరదనీరు భూమిలోకి ఇంకిపోయే చర్యలు కూడా ప్రజల నుంచి పెరగాలని ఆయన కోరారు. వర్షాకాలంలో నీరంతా వృథాగా పోతోందని వేసవి వస్తే భూగర్భ జలాలు పడిపోయి ట్యాంకర్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. అపార్ట్ మెంట్ వాసులు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్, జోనల్ కమిషనర్లు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.మరోవైపు భారీ వర్షాలు ఉన్నాయనే సమాచారం నేపథ్యంలో హైడ్రా సిబ్బందిని అప్రమత్తం చేసినట్లుగా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. వరద సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని రంగనాథ్ ఆదేశించారు. మ్యాన్‌హెూల్స్, విద్యుత్ స్తంభాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకి రావొద్దని ఆయన సూచించారు. కాగా 7వ తరగతి చదువుతున్న బాలుడు జశ్వంత్ సీఎం రేవంత్ రెడ్డికి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించాడు. జశ్వంత్ భుజంపై చేతులు వేసి ఓ స్నేహితుడిగా కాలనీలో తిరుగుతూ కాలనీ వాసుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి బాలుడ్ని అడిగి తెలుసుకున్నారు. వరద నీరు ఇంట్లోకి రావడంతో తన పుస్తకాలు మొత్తం తడిచిపోయాయని బాలుడు సీఎం దృష్టికి తీసుకెళ్లాడు. ఆ ఏరియాలో వరద నీరు వచ్చే ప్రాంతంలో గేట్ లాంటివి ఏర్పాటు చేయడంపై ఆలోచించాలని అధికారులకు సీఎం సూచించారు. కొన్నిచోట్ల డ్రైనేజీ పైప్ లైన్ కంటే కిందకు ఇండ్లు ఉన్నాయని ఈ సమస్య త్వరగా పరిష్కరించాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. తమ కాలనీకి వచ్చి స్వయంగా వరద నీటి సమస్య, ముంపు సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీయడంపై ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి తమ కాలనీ సమస్యలు తెలిపిన బాలుడు జశ్వంత్ తన అనుభవాలు షేర్ చేసుకున్నాడు. తాను సీఎంతో మాట్లాడి తమ సమస్యలు చెప్పానంటే మొదట ఇది చూడని వాళ్లు ఎవరూ నమ్మలేదన్నాడు. అయితే సీఎం రేవంత్ రెడ్డితో తాను మాట్లాడి, సమస్యలు వివరిస్తానని అస్సలు ఊహించలేదన్నాడు. నా పేరేంటని సీఎం సార్ అడిగారు. ఏ క్లాస్ చదువుతున్నావని అడిగారు. తరువాత మా కాలనీ సమస్యలు అడిగితే.. వర్షాల సమయంలో ఇబ్బంది ఎక్కువగా ఉందని, ఇండ్లలోకి వరద నీరు వస్తుందని చెప్పినట్లు జశ్వంత్ వివరించాడు. అధికారులకు చెప్పి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, భవిష్యత్తులో ఆ కాలనీలకు వరద ముప్పు లేకుండా చూస్తామని సీఎం తనతో చెప్పారని బాలుడు పేర్కొన్నాడు. సీఎంతో మాట్లాడటం ఊహించలేదని, కొత్త అనుభవంలా ఉందన్నాడు.

# ఆపరేషన్ సిందూర్‌కు దేశీయ సాంకేతికత



మొదటిపేజీ తరువాయి..

ప్రదర్శించిందని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ బెంగళూరులో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు.ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం విజయవంతమైంది. మన భూభాగానికి అవతల చాలా కిలోమీటర్లు చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదుల తండాలను నేలమట్టం చేయడానికి అవసరమైన సత్తా, ఉగ్రవాదులను కాపాడుతున్న పాకిస్థాన్‌ను కొద్ది గంటల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టడానికి అవసరమైన శక్తిసామర్థ్యాల తలూకూ.. నవ భారత్ శక్తిరూపాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం వెనుక పెద్దఎత్తున మన సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా శక్తిసామర్థ్యాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంతో పోటీ పడుతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. అలాగే నాయకత్వం వహించే స్థితిలో ఉందన్నారు. "మన నగరాలు స్మార్ట్‌గా, వేగంగా, సమర్థవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఆధునిక మౌలిక సదుపాయాలను పూర్తి చేయడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. 21వ శతాబ్దంలో పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు చాలా అవసరం. బెంగళూరు వంటి నగరాలను భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉంచాలి. బెంగళూరుకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. బెంగళూరు ఎల్లప్పుడూ నగర స్థాపకుడు కెంపే గౌడ వారసత్వాన్ని నిలబెట్టుకుంది. ఆయన కలలను నిజం చేస్తోంది. బెంగళూరును న్యూ ఇండియా ఎదుగుదలకు చిహ్నంగా మనం చూస్తున్నాం. దీని ఆత్మ ఆధ్యాత్మిక, సాంకేతిక జ్ఞానాన్ని కలిగి ఉంది" అని మోదీ స్పష్టం చేశారు.బెంగళూరు మెట్రో రైలు ఎల్లో లైన్‌ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. నగరంలోని ఐటీహబ్‌ను అనుసంధానించే అనేక కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రధాని ఆర్వీ రోడ్డు నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మెట్రో స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ప్రయాణ సమయంలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, శోభా కర్లాందజే, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కెఎస్ఆర్ బెంగళూరు రైల్వే స్టేషన్ నుంచి ఆర్వీ స్టేషన్ వైపు ప్రధాని కాన్వాయ్ వెళ్తుండగా రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో గుమిగూడిన ప్రజలు 'మోదీ, మోదీ' అని నినాదాలు చేశారు. మోదీ కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు. బెంగళూరు మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారని అధికారులు తెలిపారు. ఆర్వీ రోడ్డు నుంచి బొమ్మసంద్ర వరకు 19 కి.మీలకు పైగా ఉన్న ఈ మార్గంలో దాదాపు 16 స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.7,160 కోట్లని స్పష్టం చేశారు. ఎల్లో లైన్ ప్రారంభంతో బెంగళూరులో ఆపరేషనల్ మెట్రో రైలు నెట్ వర్క్ 96 కి.మీలకు పైగా పెరుగుతుందన్నారు. "కొత్త ప్రాజెక్ట్ వల్ల హెూసూర్ రోడ్, సిల్క్ బోర్డ్ జంక్షన్, ఎలక్ట్రానిక్స్ సిటీ జంక్షన్ వంటి అనేక రద్దీగా ఉండే కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. ఎల్లో లైన్ కోసం 3 రైలు సెట్లు వచ్చాయి. నాలుగోది ఈ నెలలో వస్తుంది" అని అధికారులు స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌లో చెస్ ఆడాం

మొదటిపేజీ తరువాయి..

భద్రతా వైఖరిని బలోపేతం చేయడంలో స్వదేశీ సాంకేతికత, సైనిక చర్య పాత్రను ఆపరేషన్ సిందూర్ నొక్కిచెబుతుందని అన్నారు. ఈ మేరకు ఐఐటీ మద్రాస్‌లోని 'అగ్నిశోధ్' - ఇండియన్ ఆర్మీ రీసెర్చ్ సెల్‌ను ఇటీవల ప్రారంభించిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. ఇది రక్షణ సాంకేతికతలో స్వావలంబన వైపు వేసిన ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ఆపరేషన్ సిందూర్ అంశంపై జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడారు. ఆ సమయంలో కీలక విషయాలు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌లో మేం చెస్ ఆడాం. శత్రువు తదుపరి కదలిక ఏమి ఉండబోతుందో, మేం ఏమి చేయబోతున్నామో మాకు తెలియదు. దీనిని గ్రే జోన్ అంటారు. గ్రే జోన్ అంటే మనం సంప్రదాయ కార్యకలాపాలకు వెళ్లడం లేదు. మనం చేస్తున్నది సంప్రదాయ ఆపరేషన్ కంటే తక్కువ. మనం చెస్ కదలికలు చేస్తున్నాం. శత్రువు కూడా చెస్ కదలికలు చేస్తున్నాడు. ఎక్కడో మనం వారికి చెక్‌మేట్ ఇస్తున్నాం. ఎక్కడో మన సొంతదాన్ని కోల్పోయే ప్రమాదంతో చంపడానికి వెళుతున్నాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగినది దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 23వ తేదీన మరుసటి రోజే మేమందరం కూర్చున్నాం. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చాలు చాలు అని చెప్పడం ఇదే మొదటిసారి. ముగ్గురు చీఫ్‌లు ఏదో ఒకటి చేయాలని చాలా స్పష్టంగా ఉన్నారు. 'ఏం చేయాలో మీరే నిర్ణయించుకోండి' అనే స్వేచ్ఛ ఇచ్చారు. మొదటిసారి విశ్వాసం, రాజకీయ దిశానిర్దేశం, రాజకీయ స్పష్టత చూడడం ఇదే. అదే మా మనోధైర్యాన్ని పెంచుతుంది" అని చెప్పారు. "25వ తేదీన నార్తర్న్ కమాండ్‌ను సందర్శించాం. అక్కడ మేం తొమ్మిది లక్ష్యాలను నాశనం చేశాం. చాలా మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. ఏప్రిల్ 29న మేం మొదటిసారి ప్రధానమంత్రిని కలిశాము. ఆపరేషన్ సిందూర్ అనే చిన్న పేరు మొత్తం దేశాన్ని ఎలా కలుపుతుందో ముఖ్యం. అది మొత్తం దేశాన్ని ఉత్తేజపరిచిన విషయం. అందుకే మీరు ఎందుకు ఆగిపోయారని మొత్తం దేశం అడుగుతోంది? దానికి తగినంత సమాధానం ఇచ్చాం" అని తెలిపారు.

## అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిలో భారత్ టాప్

మొదటిపేజీ తరువాయి..

వాటి ఎగుమతుల విలువ 8 రెట్లు పెరిగి, రూ.3 లక్షల కోట్లు అయిందని తెలిపారు. టెక్నాలజీ ఉత్పత్తుల తయారీలో భారత్‌ను ప్రపంచ హబ్‌గా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పం వల్లే ఇవన్నీ సాకారం



అవుతున్నాయని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. పౌరులందరికీ టెక్నాలజీని చేరువ చేయాలనే విజన్‌తో కేంద్ర సర్కారు ముందుకు సాగుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2014లో భారత్‌లో కేవలం 2 ఫోన్ల తయారీ యూనిట్లే ఉన్నాయి. ఇప్పుడు మన దేశంలో 300కుపైగా ఫోన్ల తయారీ యూనిట్లు ఉన్నాయి. 2014 - 2015 ఆర్థిక సంవత్సరం నాటికి భారత్‌లో విక్రయమయ్యే ఫోన్లలో కేవలం 26 శాతమే దేశంలో తయారయ్యేవి. మిగతావన్నీ విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యేవి. ప్రస్తుతం భారత్‌లో విక్రయిస్తున్న ఫోన్లలో 99.2 శాతం ఇక్కడి యూనిట్లలోనే తయారవుతున్నాయి. 2014 నాటికి భారతదేశ ఫోన్ల తయారీ పరిశ్రమ విలువ రూ.18,900 కోట్లే. 2024 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ విలువ కాస్తా రూ.4.22 లక్షల కోట్లకు పెరిగింది.

## నోటీసులు ఇచ్చాకే తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

అవసరం లేదని పోల్ ప్యానెల్ చెప్పింది. కారణాలను ప్రచురించాల్సిన అవసరం లేదని కూడా పేర్కొంది. బిహార్ రాష్ట్రంలో అసెంబ్లీ పోల్స్ ముందు ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%హX=%) ఎన్నికల జాబితాకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తోంది. అయితే ఇప్పుడు తమ అఫిడవిట్‌లో %హX=% మొదటి దశ పూర్తయిందని ఈసీ తెలిపింది. ఆగస్టు 1న ముసాయిదా ఓటర్ల జాబితాను సక్రమంగా ప్రచురించిందని పేర్కొంది. "విధానపరంగా, న్యాయసూత్రాలకు కట్టుబడి 2025 ఆగస్టు 1న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి ఏ ఓటరు పేరును తొలగించకుండా ఈ క్రింది వాటిని చేపట్టకూడదని చెబుతున్నాం. (%అ%) ప్రతిపాదిత ఓట్ల తొలగింపు, దాని కారణాలను సూచిస్తూ సంబంధిత ఓటరుకు ముందస్తు నోటీసు జారీ చేయడం, (%అఅ%) వాదనలు వినిపించడానికి, సంబంధిత పత్రాలను అందించడానికి సహేతుకమైన అవకాశాన్ని కల్పించడం (%అఅఅ%) సమర్థ అధికారం ద్వారా సహేతుకమైన మరియు మాట్లాడే ఉత్తర్వును ఆమోదించడం" అని అది పేర్కొంది.ఓటర్ జాబితా నుంచి అర్హత కలిగిన ఏ ఓటర్లను మినహాయించకుండా చూసుకోవడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పోల్ ప్యానెల్ తెలిపింది. పోల్ ప్యానెల్ తన ప్రత్యేక సమాధానంలో "చట్టం ప్రకారం ప్రతివాది (%జుజ%) ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చని వ్యక్తుల పేర్ల ప్రత్యేక జాబితాను తయారు చేయవలసిన అవసరం లేదు లేదా పంచుకోవాల్సిన అవసరం లేదు. లేదా ఏ కారణం చేతనైనా ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎవరినీ చేర్చకపోవడానికి గల కారణాలను ప్రచురించాల్సిన అవసరం లేదు" అని తెలిపింది. ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి పేరును మినహాయించడం అంటే ఓటర్ల జాబితా నుంచి ఒక వ్యక్తిని తొలగించినట్లు కాదని పోల్ ప్యానెల్ పేర్కొంది. ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించే ముందు, ఏ కారణం చేతనైనా గణన ఫారాలు అందని వ్యక్తుల బూత్-స్థాయి జాబితాను రాజకీయ పార్టీలతో పంచుకోవాలని చెప్పింది. వారిని సంప్రదించడానికి సహాయం కోరాలని %జజూ%, ఇతరులను ఆదేశించినట్లు %జుజ% తెలిపింది.

## 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

విజ్ఞప్తి చేసింది. ఆ వెబ్ పేజీలో ప్రజలు ఈసీ నుంచి జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితాల కోసం రాహుల్ చేస్తున్న డిమాండ్ కు మద్దతు తెలియజేయడానికి నమోదు చేసుకోవచ్చు.ఈ పోర్టల్ లింక్ పై క్లిక్ చేసి 'ఓటు చోరీ రుజువు, ఈసీ జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితా డిమాండ్' అని ఉన్నదాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ పోర్టల్ లింక్ లో భారతీయ జనతా పార్టీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల వీడియో ఉంది. అలాగే 2024 లోక్ సభ ఎన్నికలకు సంబంధించి, కర్ణాటకలోని ఒక నియోజకవర్గం డేటాను రాహుల్ విశ్లేషించారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరంగా అభివర్ణించారు. ఓటు భారత ప్రజాస్వామ్యానికి పునాది అని, కానీ ఈసీ సహాయంతో బీజేపీ ఓటుపై దాడి చేస్తుందని రాహుల్ ఆరోపించిన వ్యాఖ్యలు పోర్టల్ లో ఉన్నాయి. "బెంగళూరు సెంట్రల్ లోని ఒకే ఒక అసెంబ్లీ సెగ్మెంట్ లో ఆ లోక్ సభ స్థానాన్ని బీజేపీ గెలవడానికి సహాయపడిన లక్షకు పైగా నకిలీ ఓటర్లను మేము గుర్తించాం. 70-100 సీట్లలో ఇలా జరిగిందని ఊహించుకోండి. ఇది స్వేచ్ఛా ఎన్నికలను నాశనం చేస్తుంది. మహారాష్ట్రతో సహా కాంగ్రెస్, ఇండియా కూటమి ఇలాంటి హెచ్చరికలు గతంలోనే చేసింది. ఇప్పుడు మా దగ్గర రుజువు ఉంది. ఈ ఓటు చోరీ గురించి పోరాడటానికి మాకు శక్తి ఉంది. భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మాతో చేరండి" అని పోర్టల్ లో సందేశం ఉంది. ఓటు చోరీకి వ్యతిరేకంగా తమతో కలిసిరావాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అందులో మేసేజ్ ఉంది.ఒక వ్యక్తి పోర్టల్ లో నమోదు చేసుకున్న తర్వాత, అతని పేరు మీద ఒక సర్టిఫికెట్ జారీ అవుతుంది. అది అతడు ఓటు చోరీని వ్యతిరేకిస్తున్నట్లు సూచిస్తుంది.

# యువత స్వశక్తితో ఎదగాలి

**ప్రభుత్వ ఉద్యోగాల కోసం కాలయాపన కన్నా స్వయం ఉపాధి తో అభివృద్ధి చెందాలి**

**చిన్న పెట్టుబడులతో భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలి**

**మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి**

కోదాడ ఆగస్టు 10:
యువత స్వశక్తితో ఎదగాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లు అన్నారు.





ఆదివారం కోదాడ పట్టణంలో కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన లులూలా ఫ్యాషన్స్ స్టోర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తూ కాలయాపన చేయడం కంటే స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవడం మేలన్నారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారాన్ని ప్రారంభించి భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలన్నారు. తాము ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ట్రెండ్ కు సరిపోయే విధంగా నాణ్యమైన వస్త్రాలను విక్రయించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లూలూ ఫ్యాషన్స్ స్టోర్ యజమాని కార్తీక్ తదితరులు ఉన్నారు

# రెండు నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు

## మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు


కోదాడ, ఆగస్టు 10(సాక్ష్యం):
కోదాడ, హుజూర్నగర్ నియోజక వర్గాలు అభివృద్ధి ధ్యేయంగా మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు పనిచేస్తున్నారు అని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో రామ్ రెడ్డి పాలెం లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



ఫ్లెక్సీ కి పాదాభిషేకం నిర్వహించి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ రెండు నియోజకవర్గాలు నేడు మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోనే గుర్తింపు పొందుతూ రెండు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. 12వ వార్డులో కోదాడకు 50 కోట్ల నిధుల తో నవోదయ విద్యాలయం ఏర్పాటు, 16.89 కోట్ల రూపాయలతో ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకీకరణకు నిధులు మంజూరు అవినీతికి వ్యతిరేకంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఎప్పటికి ఉంటారన్నారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు మూడున్నర కోట్లతో సిటీ స్కాన్ పరికరం కూడా మంజూరు చేయించారని ఇకపై పేద ప్రజలకు వేల రూపాయల ఖర్చు తగ్గి ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేటర్ స్థాయి వైద్యం అందుతుందన్నారు. కోదాడ వార్డు ల్లో ఏ సమస్యలు ఏవి ఉన్న మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నల్లజాల శ్రీనివాసరావు ఖాజా, చందా నిర్మలా, వేమూరి విద్యా సాగర్, అనీల్, చామర్తి బ్రహ్మం,రావెళ్ళ కృష్ణారావు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

చౌటుప్పల్ ఆగస్టు 10( సాక్ష్యం)
డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ



సోదరుడి వివాహం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు సిపిఎం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, బండారు నరసింహ, రాగిరు కృష్ణయ్య,గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఎండి పాషా, ఎండి ఖయ్యూం, వెంకటేశం, బత్తుల దాసు, కొండే శ్రీశైలం తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

**నియోజకవర్గ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి**

**పాటల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం**

కోదాడ ఆగస్టు 10 (సాక్ష్యం)
చిరంజీవి అభిమానులు రక్తదానం నేతదానం కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక సామాజిక రంగాలలో కూడా ముందుండటం అభినందించ దగ్గర విషయం అని నియోజకవర్గ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. మెగాస్టార్ పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం కోదాడలోని స్థానిక కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజక వర్గ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి హాజరై పాటలు పోటీలో పాల్గొన్న వారికి మొదటి ద్వితీయ తృతీయ కన్సోలేషన్ బహుమతులతో పాటు ప్రధానం చేయడం వాటితో పాటు పాటల పాడిన అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను మరియు గోల్డ్ మెడల్స్ కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ వాగ్గేయకారులు సినీ గేయ రచయిత మాస్టర్జి , సినీ మ్యూజిక్ డైరెక్టర్ రవి కళ్యాణ్ వీరుతోపాటు గాలి శ్రీనివాస్ నాయుడు, బాదే రాము, బలుగూరి స్నేహ, డాక్టర్.నందిపాటి శ్రీ ప్రియ, మాతంగి శైలజ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. విశిష్ట అతిథిగా అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్, కిడ్స్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ మీలా సత్యనారాయణ , టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి



, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు , తెర సాంస్కృతిక మండలి అధ్యక్షులు వేముల. వెంకటేశ్వర్లు,ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తెర సాంస్కృతిక మండలి అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు ఎంఈఎఫ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, నందిపాటి సైదులు, షార్ట్ ఫిలిం డైరెక్టర్ ఏర్పుల తీరూప్,ఇరుగు కిరణ్, ఓరుగంటి పాండు, అబ్బి మల్ల రవి, రామ్ చరణ్ తేజ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ కుడుముల శివ, ఉడుముల ప్రశాంత్ కుడుముల రాంబాబు గుండెపంగు రవి, రజిని, యేసు పాల్గొన్నారు.

# విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ ఆగష్టు10(సాక్ష్యం న్యూస్ ) :
ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం మతం ప్రాంతం భాషల పేరుతో విద్వేషాలను సృష్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం ప్రాకులాడుతున్నదని విమర్శించారు. అయినా మన దేశ ప్రజలపై 50 శాతం దాకా ట్రంప్ పన్నులు విధించడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను ఉ




ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ నగరంలోని మిడిల్ ఏరియా (24 25 26 27 28 29 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లు) పార్టీ కార్యకర్తల సమావేశం ఎల్లం బజార్ లోని పంచతన్ జూనియర్ కళాశాలలో కామ్రేడ్ ఎస్కే హైమద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేసే విధంగా పాలన కొనసాగిస్తుందని ట్రంపు అడుగులకు మడుగులొత్తుతూ దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతుందని పసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మతం ప్రాంతం భాష పేరుతో వైశ్యామ్యాలు రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి పలకకపోతే ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. తెలంగాణలో 42% బి సి రిజర్వేషన్లకు వెంటనే పార్లమెంట్ ఆమోదం తెలపాలని లేకపోతే బీసీ వ్యతిరేక పార్టీగా బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. రాజకీయ లబ్ధి కోసం బీసీ రిజర్వేషన్లను ముందు పెట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని గతంలో బీసీలను గుర్తించకుండా అణచివేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో బీసీ జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను ఆమోదించి చిత్తశుద్ధి ప్రదర్శించాలని కోరారు. ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ నగరం ఎంతో వెనుకబడి ఉందని అందులో మిడిల్ ఏరియా అయినా రామన్నపేట ఎల్లం బజార్ మండి బజార్ చార్ బౌలి గిర్మాజీపేట లక్ష్మీపూర్ ఎల్బీనగర్ తదితర ఏరియాలని అభివృద్ధికి దూరంగా ఉన్నాయని ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆయా డివిజన్ లోని కాలనీలా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి డెవలప్ చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) మిడిల్ ఏరియా కన్వీనర్ మహబూబ్ పాష మాట్లాడుతూ వరంగల్ నగరంలోని 24 25 26 27 28 29 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్స్ మిడిల్ ఏరియా ఎంసిపిఐ(యు) కన్వీనర్ గా కామ్రేడ్ మహమ్మద్ మహబూబ్ పాష ఏరియా కమిటీ సభ్యులుగా ఎస్కే హైమద్ కీర్తి శ్రీనివాస్ ఎస్.కె హాజీమ్ ఎండి అజ్మత్ ఎండి హైమత్ సయ్యద్ ఆదామ్ ఎండి ఫిరోజ్ ఎండి షేరు లతో కమిటీ ఎన్నికైనట్లు పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ప్రకటించారు. ఆయా మున్సిపల్ డివిజన్స్ లలో సమస్యలపై సర్వే నిర్వహించి పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నగరం సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల చట్టంకు కేంద్రం వివక్షత

## సీపీఎం అద్వర్యంలో నిరసన

నర్సంపేట ఆగష్టు10 (సాక్ష్యం న్యూస్ ) :
బీజేపీ మనువాద విధానాల్లో భాగంగానే బీసీ రిజర్వేషన్ల చట్టంకు కేంద్రం కుంటి సాకులతో వివక్షత చూపుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి , హన్మకొండ శ్రీధర్ అన్నారు. తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు తక్షణమే పార్లమెంటులో పెట్టి ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిసి ల పట్ల మోడీ కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ అట్టఅడుగు వర్గాలైన బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించకుండా అణిచివేస్తూ దోచుకుంటున్నారని విమర్శించారు. బిజెపి పాలకులు అన్ని విధాల ప్రయత్నిస్తుందని మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. ఈ క్రమంలో జనాభాలో 6శాతం లేని అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించి 50శాతం పైగా ఉన్న బీసీలకు కనీసం 62 శాతం రిజర్వేషన్ చట్టాన్ని తీసుకురావడానికి అనేక అడ్డంకులు కల్పిస్తూ బీసీలకు తిరని అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిపోతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం పొందలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనువిప్పు కలిగి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అసెంబ్లీలో తీర్మానించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కుట్టి సాకుతో ఆమోదించకుండా రాజకీయ లబ్ధి కోసం దొంగ దొంగ అన్న చందంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపించారు. బీసీలకు అన్ని రంగాల్లో జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రం మోడీ ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి కుంటి సాకులు చెప్పకుండా తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అమలయ్యే విధంగా తక్షణమే పార్లమెంట్ లో ఆమోదించాలని లేకపోతే బీసీలంతా రాజకీయంగా అతీతంగా బిజెపి మోడీ పాలనకు తగిన విధమైన గుణపాఠాన్ని చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కలకోట అనిల్, వజ్జంతి విజయ ఉదయగిరి నాగమణి , యాకలక్ష్మి ,లక్ష్మి లింగయ్య , వీరన్న, అటిపాముల వెంకన్న, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం

## కమర్షియల్ షాప్స్ కు మరలా రీ టెండర్ వేయాలని తీర్మానం

చౌటుప్పల్ ఆగస్టు 10 (సాక్ష్యం )
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య



అద్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశము ఆదివారం నిర్వహించారు. ఇట్టి సమావేశము లో మార్కెట్ యార్డ్ అబివృద్ధి లో బాగంగా మార్కెట్ యార్డ్ బయటి బాగం లో గల కమర్షియల్ షాప్స్ మరల రీటెండర్ వేసి మార్కెట్ ఆదాయం ను పెంచాలని, మార్కెట్ కమిటీ వారి అద్వర్యంలో మార్కెట్ యార్డు లోనే ధాన్యపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించడం జరిగింది. అనంతరం రైతులకు ఉపయోగార్థం చౌటుప్పల్ మార్కెట్ వచ్చినటువంటి తార్పాలిన్లు, ధాన్యమును ఆరపెట్టు యంత్రమును పరిశీలించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి గారు ఎలిమినేడు పిఏసిఎస్ చైర్మెన్ రఘుమారెడ్డి మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బోయ వెంకటేష్, కరంటోతు శంకర్ నాయక్ , డిల్లి చంద్రకళ , మహమ్మద్ గౌస్ ఖాన్ , చిమ్మల వెంకట్ రెడ్డి , పబ్బు శ్రీకాంత్ గౌడ్ , మర్రి రాజి రెడ్డి , సూర్వి వెంకటేష్ గౌడ్, దాచేపల్లి విజయ్ కుమార్ , గజ్జెల కృష్ణ మూర్తి, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పబ్బ మహేష్ గుప్తా పి ఎం జియువసేన సభ్యులు!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ పురోహితులు, వేద పండితులు శ్రీ శాస్తుల వామన శర్మ, మాధవి దంపతుల



ఏకైక కుమార్తె శ్రీ శాస్తుల అద్వైత,కు సుబ్రహ్మణ్య శర్మ తో వేద పండితుల మధ్య వేదమంత్రాలతో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం జేఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ అత్తెల్లి మేడ్చల్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హాజరై నూతన వధూవరులను తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రామ శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేటస్థానిక గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు వివాహ మహోత్సవవేడుకల్లో పాల్గొన్నారు.

### పిల్లుట్ల బోనాల ఉత్సవాలకు హాజరైన సంఘ సేవకులు.!

సాక్ష్యం న్యూస్,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, అంసన్పల్లి నరసింహారెడ్డి లు అమ్మవారిని దర్శించుకున తరువాత ఇరువురిని ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి పిల్లి శివకుమార్, వైస్ చైర్మన్ మంగల్పర్తి స్వామి యాదవ్,శాలువతో సత్కరించి గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బోనాల పండుగ సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్లోని అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే



**మల్కాజ్గిరి ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లోని జె ఎల్ ఎస్ నగర్ లో బోనాల పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనంపల్లి హనుమంతు రావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగరాజు బర్త్ డే, రక్షాబంధన్ సందర్భంగా మహిళా కార్యకర్తలు నాయకులకు రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి వి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ 141 డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, మల్కాజ్గిరి డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ అధ్యక్షులు సత్యమూర్తి, మల్కాజ్గిరి వీడియో కన్వర్ నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, విద్యార్థి నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శాస్త్రుల అద్వైత, సుబ్రహ్మణ్య శర్మ వివాహ మహోత్సవ వేడుక





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ పురోహితులు, వేద పండితులు శ్రీ శాస్త్రుల వామన శర్మ, మాధవి దంపతుల ఏకైక కుమార్తె శ్రీ శాస్త్రుల అద్వైత,కు సుబ్రహ్మణ్య శర్మ తో శాస్త్రుల ప్రేమ దత్తు శర్మ, మరియు లక్ష్మి వెంకటేశ్వర శర్మ శుభాశీస్సులతో, వేద పండితుల మధ్య వేదమంత్రాలతో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం జేఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ అత్తెల్లి మేడ్చల్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా,శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రామ శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేటస్థానిక గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు వివాహ మహోత్సవవేడుకల్లో పాల్గొన్నారు.

## మండల రైతు సోదరులు రైతు బీమాను నమోదు చేసుకోండి

### పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు రైతు బీమాను నమోదు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతు బీమా నమోదుకు 13.08.2025 చివరి తేదీ05-06-2025నాటికి భూభారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు మరియు కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టు హోల్డర్ల వివరాలు ఆధారంగా పాత/కొత్త అర్హులైన రైతుల బీమా నమోదు జరుగుతుంది. అని అన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966నుండి 14-08-2007 వరకు) ఉన్నవారు మాత్రమే అర్హులు.నమోదు కోసం రైతు తప్పక ఈ పత్రాలు ఒరిజినల్ మరియు జీరాక్స్ కాపీలను తీసుకురావాలి అని అన్నారు. 1. రైతు ఆధార్ కార్డు2. భూమి పట్టా పాస్ బుక్, 3. నామిని ఆధార్ కార్డు 4, రైతు బీమా మరియు ఎన్రోల్మెంట్ ఫామ్ తీసుకువచ్చి రైతులు రైతు బీమాను నమోదు చేసుకోవాలని శివంపేట మండల పి ఎస్ సి చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పిల్లుట్ల గ్రామంలో శ్రావణమాసం బోనాల పండుగ సంబరాలు!

### - ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి బండారి గంగాధర్



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండలం కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో గ్రామదేవతలకు బోనాలు, తీయడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈ సంవత్సరం కూడా గ్రామదేవతలకు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి, అమ్మవారికి ఓడి బియ్యం, కోడిపుంజులు, మేకపోతులు, గొర్రెపోతులు అమ్మవారికి బలి ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలోని పెద్ద చిన్న,ధనిక పేద, అని తారతమ్యం లేకుండా అమ్మవారికి వైభవవేతంగా బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామదేవతలను ఆడపడుచులు మొక్కులు చెల్లించి, గ్రామాన్ని చల్లగా చూడాలని, గ్రామ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో, పాడి పంటలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ఆరాధిస్తారు.ఈ కార్యక్రమంలో. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. కాంగ్రెస్ నాయకులు బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు. ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్. వైస్ చైర్మన్ మంగళపర్తి స్వామి యాదవ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నగేష్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హంసాన్పల్లి రాఘవరెడ్డి గారు. చిరంజీవులు. బోయి సంగం అధ్యక్షులు బండారి వెంకటేష్ . బండారి సాయి కిరణ్ . బండారి శ్రీకాంత్. బాసంపల్లి నర్సింలు. గాండ్ల ఆంజనేయులు. బండారి ప్రవీణ్ . బండారి రమేష్. మ్యద్దర్ల రాజు. బండారి క్రాంతి.గ్రామ పెద్దలు, గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందినరాజకీయ,నాయకులు,కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలమంచి మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**ఖానాపురం ఆగష్టు10 ( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండల కేంద్రానికి చెందిన జటంగి రాజకుమార్, నాగరాజుల తండ్రి జటంగి ఎలమంచి అనారోగ్యంతో అదివారం మృతి చెందాడు. కాగా ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు ఎలమంచి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, పార్టీ నాయకులు బోడ పూలు నాయక్, మద్రి రామస్వామి, గంగాపురం రాజు, వద్దే రాజశేఖర్, తోటకూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన అనంత నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**బోయిన్పల్లి ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** బోయిన్పల్లి లోని మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మల్కాజ్గిరి నియోజకవర్గం వినాయక్ నగర్ డివిజన్కు చెందిన అనంత నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంత నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ ఓవర్ఫ్లో సమస్యతో పాటు, వినాయక్ నగర్ ఇండియన్ బజార్ (చైనా బజార్) సమీపంలోని డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంత నగర్ కాలనీ అధ్యక్షులు మహేష్ కుమార్, ప్రమోద్ కుమార్, నరేష్, యాదగిరి, జయప్రకాష్, వినయ్ కుమార్, దేవేందర్, యూనస్, ఆకాష్, సుకేష్ , సురేష్, నవీన్, లక్ష్మణ్, దినేష్, నాగరాజు గౌడ్, సురేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తులసి, సురేష్, బాలకృష్ణ, సంపత్ యాదవ్, , శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మండల రైతుసోదరుడు బీమా నమోదు చేసుకోండి

### వ్యవసాయ అధికారి వీరా సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రైతు సోదరులు భీమాను నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వీరా సింగ్ తెలిపారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు .రైతు బీమా లో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం 12-08-2025వ తేదీ వరకు మాత్రమే. 18 నుంచి 59 సంవత్సరాల వరకు మాత్రమే అర్హులు అనగా14-08-1966 నుండి 14-08-2007 వరకు.దీనికి కావలసిన ధృవ పత్రాలు 1. అప్లికేషన్ ఫారం 2. రైతు పట్టా పాస్ బుక్ 2. రైతు ఆధార్ కార్డు 3. నామిని ఆధార్ కార్డ్.. జిరాక్స్ తీసుకొని రైతులు రైతు బీమాను నమోదు చేసుకోవాలని మరిపెడ మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్

### మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీకేంద్రంలో బాషిపంగు మధుసూదన్, ఉమ దంపతుల నూతన గృహప్రవేశానికి హాజరైపూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్.రెడ్యా నాయక్ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అయూబ్ పాషా, మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, బాషిపంగు లక్ష్మయ్య, బాషిపంగు సురేష్, ఎడెల్లి సైదులు,బాషిపంగు కృష్ణ,గోల్కొండ వెంకన్న,సమీర్ స్టూడియో పక్రొద్దిన్ పాషా,నరేష్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు

## రవీందర్ సింగ్ చిత్రపటానికి నివాళ్ళు అర్పించిన మాజీ ఎంపీ సీతారాంనాయక్



**నర్సంపేట ఆగష్టు10 (సాక్ష్యం న్యూస్ ) :** బీజేపీ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. నర్సంపేటలో బీజేపీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్నా మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయం చేసి అందజేశారు. చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ సింగ్, తాజా మాజీ కౌన్సిలర్ బోడ గోలియా నాయక్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాగూర్ విజయ్ సింగ్, ప్రత్యక్ష సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర హాస్పిటల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**నర్సంపేట ఆగష్టు10(సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర(మల్టీస్పె షాలిటీ) హాస్పటల్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలకు అందుబాటులో అత్యాధు నాతనమైన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ వెంకటేశ్వర ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అకాంక్షించారు. అత్యాధునాతనమైన సౌకర్యాలతో వెంకటేశ్వర హాస్పిటల్ ఏర్పరిచిన వైద్యులు డాక్టర్ యు. సంపత్ ,డాక్టర్ వజ్జ సాగర్ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక యువతికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ యు. సంపత్ ,డాక్టర్ వజ్జ సాగర్ లతోపాటు నర్సంపేట ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వి ఎం జయుడు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ కె. భారతి, ట్రెజరర్ డాక్టర్ మనోజ్ లాల్, డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ గోపాల్ డాక్టర్, డాక్టర్ భారతి, డాక్టర్ రాజారాం,డాక్టర్ రాజేశ్వరరావు ,డాక్టర్ ఉజ్వల శశిధర్ రెడ్డి సింధూర రెడ్డి వరంగల్ ఎంజిఎం ఆర్ ఎం ఓ డాక్టర్ శశిధర్ రాజారాం, కాంగ్రెస్ పిసిసి మెంబర్ పెండెం రామానంద్ నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల మధు, మండల నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చేయండి

### సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగ వ మహాసభలను ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ మల్కాజ్గిరగిరి జిల్లా షాపూర్ నగర్ కుతుహులాపూర్ మండల్ గాజులరామారం మహారాజా గార్డెన్ జరుగు సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ మరియు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ నాలుగు రోజులు జరుగు మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాల కార్యక్రమాలను నిర్ణయిస్తారు కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలను మతతత్వ పార్టీలు రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించడానికి అనుసరించివిధానాలను ఈ మహాసభల్లో చర్చిస్తారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర నాయకులు పాల్గొని ఈ నాలుగో మహాసభలో సిపిఐ పార్టీ భవిష్యత్ కార్యాచరణను నూతన రాష్ట్ర కార్యదర్శిని ఎన్నిక జరుగుతుంది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ నాయకులు నరసయ్య, బాలు, హుస్సేన్, రవికుమార్, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మేదరులు సమాజిక రాజకీయ ఉద్యమాలు చేపట్టాలి

### - బహుజన సాహిత్య అకాడమి జాతీయి అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ



**సికింద్రాబాద్, ఆగస్టు 10 (సాక్ష్యం)** ... మేదర కులస్థులు సప్పిడి ఉద్యమాలు కాకుండా సమాజిక, రాజకీయ చైతన్య ఉద్యమాలు నిర్వహించినప్పు డే వారికి చట్ట సభల్లో అవకాశాలు వస్తాయని బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లారాధాకృష్ణ పిలుపునిచ్చారు. నాచారంలోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ ల్లో ఆదివారం తెలంగాణ మేదర మహేంద్ర సంఘం వారి రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మేదర ఆలస్థుల రాజకీయ చైతన్య శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లా రాధాకృష్ణ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్షిరాంల ఆశయాలతో ఏవిదంగా రాజ్యాధికారం సాధించవచ్చో వివరించారు. సాంస్కృతిక, సామాజిక చైతన్యం పెంపొందకుండా రాజకీయ చైతన్యం సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మేధరులను గవర్నర్ కోటా ద్వారా ఎమ్మెల్సీ సభల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ మాట్లాడుతూ గతనెలలో మహిళలకు రాజకీయ చైతన్య క్లాసులు నిర్వహించామని, ఇప్పుడు పురుషులకు నిర్వహిస్తున్నా మని చెప్పారు. భవిష్యత్ లో యువతకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమ%శీ% లో మెదర రాజుకీయ చైతన్య వేదిక కన్వీనర్ బొల్లం చంద్ర మౌళి, ఆర్. శివరాజ్, సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కూన రాజశేఖర్, ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, కోశాధికారి పాత కోట ఉమ, వేదిక గౌరవ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి నరేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్లో బిజెపి నాయకులకు రాఖీ కట్టిన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి

**సికింద్రాబాద్, ఆగస్టు 10 (సాక్ష్యం)** నాచారం డివిజన్లో రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చారాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్ప రెడ్డి నాచారం డివిజన్ బీజేపీ కుటుంబ సభ్యులకు రక్షాబంధన్ కార్యక్రమం లో భాగంగా అందరికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రావినాయక్, జిల్లా నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, అనితా పద్మారెడ్డి, రవికాంత్, పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, %శీ%. వెంకటేష్ గౌడ్, ఆనంద్ గుప్త, శ్రీనివాస్ యాదవ్, బాలు, అమర్, వరలక్ష్మి, జ్యోతి రెడ్డి, కల్పనా, డింపుల్, పవన్, కుశల్ వంశీ, హార్దిక్ వంశీ, సాయి, గౌతమ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా బోనాల పండుగ

**అనంతగిరి, ఆగష్టు10 (సాక్ష్యం న్యూస్)** మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ ఉత్తమ పద్మావతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి



ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు మాజీ సర్పంచ్ కుమ్మరి గురువయ్య, ముసుకు మధుసూదన్ రెడ్డి,తంగేళ్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్, ఆగస్టు 10 (సాక్ష్యం)..** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత అదేవిధంగా ఎంతో నిబద్ధతతో ఎక్సైజ్, టూరిజం కల్చరల్ శాఖలను అభివృద్ధి బాటలో నడిపించిన గొప్ప దాసునికులు జూపల్లి కృష్ణారావు అన్నారు. జూపల్లి కృష్ణారావు దళిత బహుజనుల ఆశాజ్యోతి నిరంతరం పనిచేసే గొప్ప నాయకులు జూపల్లి కృష్ణారావు అన్నారు. అలాంటి మంత్రివర్యులు ఈ రాష్ట్ర మంత్రివర్గంలో ఉండడం రాష్ట్రానికి చాలా సుభిక్షమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు తమ వంతుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జూపల్లి కృష్ణారావు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మునుముందు ఇంకెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఆరె కంటి శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు సందీప్, నాగరాజు, వెంకట్, అదేవిధంగా దేవరపోగా గంగరాజు, కె సురేష్, దేవరపోగా నాగరాజు, జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుబ్బారావును ఘనంగా సన్మానించిన కమ్మ సంఘం



**ఖానాపురం ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం కాకతీయ కమ్మ సంఘం అద్వర్యంలో సామాజిక విద్య సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న నర్సంపేటకు చెందిన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావును ఘనంగా సన్మానించారు. ఖానాపురం మండల కేంద్రంలోని కమ్మ సంఘం కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమ్మ సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యతో వెలుగు నింపుతూ తమ పాఠశాలలో చదువుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పేద, ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు పదవ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తున్న గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు కేంద్ర ప్రభుత్వ గౌరవ డాక్టరేట్ పురస్కారంతో సత్కరించడం హర్షణీయమన్నారు. డాక్టర్ వేములపల్లి సుబ్బారావు ఖానాపురం వాసి కావడం ఈప్రాంతానికి ,మాకు గర్వంగా ఉందన్నారు. మరిన్ని సామాజిక సేవలు ,పేదలకు విద్య అందించి మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అకాంక్షించారు. ఈసందర్భంగా డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ డాక్టరేట్ నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. నాతల్లిదండ్రుల ప్రోత్సహం ,నాసోదరుల సహాకారంతో ఉన్నత విద్యను అభ్యసించడం జరిగిందన్నారు. ఎన్నో ఒడిదొడుకుల మధ్య విద్యను సాగించడం, ఎన్నో వ్యయ ప్రయాసాలను తట్టుకుని అందిరి సహాకారంతో విద్యసంస్థలను అభివృద్ధి వైపు పయనం సాగించడం సాధ్యమైందన్నారు. తనకు వచ్చిన ఆదాయంలో కొంత పేద అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్య సేవలు అందిస్తామన్నారు. పేదలు విద్యకు దూరం కాకుండా తనవంతు ప్రోత్సహం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు దేవినేధి వేణు ,కార్యదర్శి మన్నెవ సాంబశివరావు ,కోశాధికారి కొరిటాల శ్రీనివాస్ , సంఘం మాజీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాద్ రావు , పర్చూరి నరేంద్ర ,కొమ్మినేని మెహన్ రావు , నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు , సభ్యులు శాఖమూరి సాంబశివరావు ,ముఖేష్ చౌదరి ,దేవినేని శ్రీను ,నాదేళ్ళ సురేష్ ,నవీన్ ,దేవినేని వేణుగోపాల్ ,యార్లగడ్డ పిచ్చేశ్వర్ రావు ,గాంధీ ,కొల్లి ఉమామహేశ్వరరావు ,పర్చూరి రాజా ,అంకినేడు ,సుధాకర్ ,క్రిష్ణ ,వల్లభనేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి కాకతీయ సేవా సమితి అండగా ఉంటుంది

– కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత

– నిరుపేద విద్యార్థులకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత





**కోదాడ టౌన్ ,ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతిభ కలిగి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ ధర్మపత్ని వీరేపల్లి సత్యవతి స్మారకార్థం 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామని గుర్తు చేశారు. సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, వీరేపల్లి సుబ్బారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రామారావు, గంట సత్యనారాయణ, కొత్త బ్రహ్మయ్య, వీరేపల్లి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, తమ్మినేని భ్రమరాంబ, కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనమెత్తిన పిలుట్ల గ్రామ ఆడపడుచులు

ముఖ్యఅతిథిగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి, బండారి గంగాధర్



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో గ్రామదేవతలకు బోనాలు, తీయడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈ సంవత్సరం కూడా గ్రామదేవతలకు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి, అమ్మవారికి ఓడి బియ్యం, కోడిపుంజులు, మేకపోతులు, గొర్రెపోతులు అమ్మవారికి బలి ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలోని పెద్ద చిన్న,ధనిక పేద, అని తారతమ్యం లేకుండా అమ్మవారికి వైభవవేతంగా బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామదేవతలను ఆడపడుచులు మొక్కులు చెల్లించి, గ్రామాన్ని చల్లగా చూడాలని, గ్రామ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో, పాడి పంటలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ఆరాధిస్తారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. కాంగ్రెస్ నాయకులు బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,వైస్ చైర్మన్ మంగళపర్తి స్వామి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హంసాన్పల్లి రాఘవరెడ్డి, చిరంజీవులు బోయి సంగం అధ్యక్షులు బండారి వెంకటేష్, బండారి సాయి కిరణ్, బండారి శ్రీకాంత్, బాసంపల్లి నర్సింలు, గాండ్ల ఆంజనేయులు, బండారి ప్రవీణ్,బండారి రమేష్, బండారి క్రాంతి, మధ్యర్ల రాజు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ,నాయకులు,కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్న మాజీ సర్పంచ్ భూక్యా సూర్య నాయక్ పై చర్యలు తీసుకోండి





**మఠంపల్లి ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)**మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామ పరిధిలో స్థానిక రైతులు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మా గ్రామాన్ని ఆనుకుని పూర్వం నుంచి బంధం ఉందిని,ఈ బంధం నుంచి 1952 లో క్రింద ఉన్న రాఘవపురం,మిగడం పాడు తండా,గుండ్లపహాడ్ గ్రామాల పొలాలకు సాగునీరు పోవుటకు అప్పుడు వెంకటరంగయ్య అనే రైతు చెన్నాయి పాలెం మరియు యతవకీళ్ల గ్రామ శివారు సర్వే హద్దు దగ్గర నుండి చెక్ డాం నిర్మించి దాదాపు 6000 మీటర్ల కాలువను తీసుకెళ్లారు. అప్పుడు ఆ కాలువ తీసేటప్పుడు ఇరువైపులా రోడ్డు మార్గం ఉండేది.దానికి సంబంధించిన రైతులు మొత్తం రోడ్డును కలుపుకున్నారు.దాదాపు 30 మంది రైతులు తమ భూములకు దారి లేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ మధ్యన తమ సొంత ఖర్చులతో వెంకట రంగయ్య బంధం కాలువ ప్రక్కన నుంచి రోడ్డు మార్గం వేశారు.భూక్యా సూర్య నాయక్ అనే రైతు గత 30 సంవత్సరాల క్రితం పంగలూరి ధనుంజయ అనే రైతు దగ్గర నుండి ఖరీదు చేసినప్పుడు ఆ అగ్రిమెంట్లో పైన ఉన్న రైతుల పొలాలకు పోవుటకు దారి ఇవ్వాలి అని రాసుకున్నారని మరియు ఖరీదు చేసేటప్పుడు ఆ అగ్రిమెంట్లో బిల్ ముక్తా గా కొన్నాడని దాని ప్రకారం వెంకట్ రంగయ్య బంధం కాలువ ప్రక్కన నుండి ప్రభుత్వ నక్ష ప్రకారం పైన రైతులు రోడ్డు వేసుకున్నారు.గతంలో ఉన్న రోడ్డును కలుపుకున్న మాజీ ప్రజా ప్రతినిధి అప్పటి రాజకీయ అండదండలతో ఇప్పటివరకు అక్కడ ఉన్న రైతులకు నానా రకాల ఇబ్బందులు పెడుతున్నారని పైన రైతులు వాపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని చిన్న సన్నకారు రైతులు మాజీ ప్రజా ప్రతినిధి భూక్యా సూర్య నాయక్ చేస్తున్న అరాచకాల గురించి న్యాయం కోసం ఏళ్లపాటు చూడాల్సి వస్తుందని అక్కడి రైతులు వాపోతున్నారు.వెంకట రంగయ్య బంధం కాలువకు సంబంధించి ఈ మధ్యనే మంత్రి ఉత్తమ్ రెడ్డి రెండు కోట్ల నిధులు మంజూరు చేశారని అక్కడ రైతులు చెబుతున్నారు.దీనిపై తప్పుడు నివేదిక ఇస్తున్న భూక్య సూర్య నాయక్ పై ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ముత్యాలమ్మతల్లి దయతో గ్రామంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

– గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగం





**కోదాడ రూరల్ ,ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** గ్రామ దేవతలను ఆరాధించడం వలన గ్రామంలో ప్రజలు, పాడి పంటలుతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని రామలక్ష్మి పురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి, పెద్దకాపు కొప్పుల శంబిరెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మిపురం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా ప్రభలను ముస్తాబు చేసి గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని భారీ ఊరేగింపుతో గ్రామంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, పాడి పంటలపై గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు. ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. గ్రామ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభలు ముస్తాబుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభలు భారీ ప్రదర్శనతో పట్టణంలో గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి. ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపు అన్నెం వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అన్నెం వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, అన్నెం సత్యనారాయణ రెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించకుండా వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపిని గద్దెదించాలి




**వలిగొండ ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అమలుకు చట్టం చేయకుండా వాటికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపి పై సామాజిక వర్గాలు చైతన్యమై ఢిల్లీ గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్,మల్లు లక్ష్మి, రాష్ట్ర నాయకులు జి రాములు లతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయకుండా నిర్లక్ష్యంతో బీసీల పట్ల వ్యతిరేక భావంతో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్ బిల్లుపై తీవ్ర వ్యతిరేకంగా మాట్లాడడం బీసీల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధిని అర్థం రుజువు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నుండి గెలిచిన 8 మంది ఎంపీలు పార్లమెంట్లో నోరు మెదకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. పైగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేది లేదంటూ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని వెంటనే బీసీలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ లో జరుగుతున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లను సృష్టించి అధికారంలోకి వచ్చేందుకు రాజ్యాంగ హక్కులను బిజెపి నాయకులు ఉల్లంఘిస్తున్నారని ఇది దేశ సార్వభౌమత్వానికి వ్యతిరేకమన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లపై మనువాద భావాజాలంతో వ్యతిరేకిస్తున్న బిజెపిని గద్దె దించడమే దేశంలో ఉన్న ప్రజల తక్షణ కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్, మల్లు లక్ష్మిలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులపై గిరిజనులపై మైనార్టీలపై అణగారిన వర్గాల ప్రజలపై పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు చేస్తుందని మనువాద భావాజాలాన్ని ముందుకు తీసుకొచ్చి భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే కుట్రలు చేస్తుందని దేశంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని బిజెపి విధానాలను ప్రజలందరూ అర్థం చేసుకొని బిజెపి విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, తప్పట్ల స్కైలాబ్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,గోకారం మాజీ సర్పంచ్ సిర్పంగి శ్రీరాములు,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, నాయకులు వడ్డెబోయిన వెంకటేష్, వనం రాజు,నారి రామస్వామి, రాపోతు వెంకులు, ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నల్గొండ ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఆదివారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఐసీయూ, ఏ ఎం సి యు, సర్జికల్ వార్డు, మెడికల్ వార్డ్, రేడియాలజీ, తదితర విభాగాలను తనిఖీ చేసి డాక్టర్లు, నర్సులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ఐసీయూ, రేడియాలజీ, తదితర విభాగాలలో ఎంత మంది పేషెంట్స్ ఉన్నారని.....? ఐ సి లో ఎన్ని బెడ్లు ఉన్నాయని..... ? అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రధాన ఆస్పత్రికి వస్తున్న వారి వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ విభాగం ద్వారా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రేడియాలజీ విభాగం దూరంగా ఉన్నందున నడవలేని పేషెంట్లకు మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా ఎక్స్ రే తీయించడం జరుగుతుందని, నడవగలిగే వారిని వీల్ చైర్ మీద రేడియాలజీ కి తీసుకెళ్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. అన్ని విభాగాలు పరిశీలించిన తర్వాత మందులు, వైద్య సేవలు, టెస్టులు, ఇతర పరీక్షల పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో అవసరమైన అన్ని వైద్య పరికరాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకించి నిరంతర వర్షాల వలన సీజనల్ వ్యాధులతో ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారని, వారందరికీ తగిన వైద్య చికిత్సలు అందించేలా డాక్టర్లు, సిబ్బంది, నర్సులు అందుబాటులో ఉండాలని, మందులు ఇతర ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో సైతం ఎలాంటి నిర్లక్ష్యం, ఇబ్బంది లేకుండా రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ వర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈశ్వర్ ,ఆర్ ఎం ఓ కిరణ్ కుమార్, టి ఎస్ ఎం ఐడిసి రాజశేఖర్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అనగారిన వర్గాల్లో ఆత్మగౌరవం నింపేదే స్వేరోస్

– సీనియర్ స్వేరొస్ నాయకులు దుబ్బ నాగేష్





**కల్వకుర్తి, ఆగస్టు 10 (సాక్ష్యం న్యూస్)** అనగారిన వర్గాల్లో ఆత్మ గౌరవం నింపి అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం , ఆత్మగౌరవం లక్ష్యసాధన ధ్యేయంగా స్వేరోస్ నాయకత్వం ముందుకు సాగుతుందని సీనియర్స్ స్వేరో నాయకులు దుబ్బ నాగేశ్ పేర్కొన్నారు. ఆదివారం చారకొండ మండల కేంద్రంలో స్వేరోస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డపాకుల శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ స్వేరోస్ నాయకులు దుబ్బ నాగేష్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో స్వేరోస్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని ఉన్నారు,సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టిన జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరోస్ నాయకులు పనిచేయాలని ఆయన సూచించారు,త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి బూట్ క్యాంపును విజయవంతం చేసేందుకు స్వేరోస్ నాయకులు సమయత్వం కావాలని ఆయన పిలుపునిచ్చారు, అక్షరం ఆరోగ్యం ఆర్థికం ఆత్మగౌరవం లక్ష్యంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం పనిచేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో స్వేరోస్ నడవాలని సూచించారు.

**చారగొండ స్వేరోస్ మండల అధ్యక్షుడిగా పసుల పాపయ్య**

చారగొండ మండల స్వేరోస్ అధ్యక్షుడిగా పసుల పాపయ్య, ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి టౌన్ ఉపాధ్యక్షులు బల్మూరు మల్లేష్, అర్జున్ రాంబాబు రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు



# టీమ్ఇండియా కెప్టెన్ ఇప్పటికే ప్రాక్టీస్ షురూ

## ఆసియా కప్ కు సిద్ధమవుతోన్న టీమ్ఇండియా

2025 ఆసియా కప్ ఎడిషన్ సెప్టెంబర్ నెలలో ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9న ప్రారంభమై అదే నెల 28న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈసారి భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హెూదాలో బరిలోకి దిగుతోంది. అలాగే ఈ ఏడాది కూడా టైటిల్ లక్ష్యంగా బరిలో దిగనుంది. ఈసారి ఆసియా కప్ ప్రత్యేకంగా అలరించడానికి సిద్ధమవుతోంది. గతంలో ఈ టోర్నమెంట్‌లో కేవలం 6 జట్లే ఉండగా, ఈసారి మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. భారత్, పాకిస్థాన్ తోపాటు, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్, ఒమన్, యుఏఈ జట్లు పాల్గొంటున్నాయి. భారత్ టైటిల్ ఫేవరెట్‌గా ఉంది. అందుకు తగ్గట్లే టీమ్ఇండియా కెప్టెన్ ఇప్పటికే ప్రాక్టీస్ షురూ చేసేశాడు. టీమ్ఇండియాకు గుడ్‌న్యూస్. గాయం కారణంగా కొన్ని రోజులు ఆటకు దూరంగా ఉంటూ వస్తున్న, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల విదేశాల్లో హెర్నియా సర్జరీ సక్సెస్‌ఫుల్‌గా చేయించుకున్నాడు. అయితే రికవరీకి టైమ్ పడుతుందని, దీంతో అతడు రానున్న ఆసియా కప్‌లో ఆడడం కష్టమని వార్తలు వచ్చాయి. తానీ, సూర్య ఆల్రెడీ గాయం నుంచి రికవరీ అయినట్లు తెలుస్తోంది. అంతేకాదు తాజాగా సూర్య తాజాగా నెట్స్ లో ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టేశాడు. దీంతో అతడు అతను ఆసియా కప్‌లో ఆడటం ఖాయంగా కనిపిస్తుంది. దీనికి సంబంధించిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీమ్ఇండియాకు గుడ్ డేస్ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 166 మ్యాచ్‌లు ఆడిన సూర్య 35 సగటుతో 4311 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 29 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇందులో 168 సిక్సర్లు కొట్టాడు. సూర్యకుమార్ యాదవ్ ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌తో జరిగిన తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. దీని తర్వాత ఐపీఎల్‌లోనూ పాల్గొన్నాడు. ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్ఇండియా.

# అదరగొట్టిన రషీద్ ఖాన్..

అఫ్గానిస్తాన్ క్రికెట్ స్టార్ రషీద్ ఖాన్ మరోసారి తన అసాధారణ బౌలింగ్ ప్రతిభతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. ఇటీవల రెడ్ బుల్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఒక బౌలింగ్ సవాల్‌లో రషీద్ తన స్పిన్ మాయాజాలంతో అభిమానులను, వీక్షకులను ఆశ్చర్యపరిచాడు. ఈ సవాల్‌లో అతను ప్రదర్శించిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం అతన్ని టీ20 క్రికెట్‌లో అగ్రగామిగా నిలిపాయి. రెడ్ బుల్ ఇండియా నిర్వహించిన ఈ బౌలింగ్ సవాల్‌లో రషీద్ ఖాన్ తన విశిష్టమైన లెగ్-స్పిన్ బౌలింగ్‌తో లక్ష్యాలను ఖచ్చితంగా కొట్టడానికి ప్రయత్నించాడు. ఈ సవాల్‌లో అతను వివిధ రకాల బంతులను వేస్తూ, తన గూగ్లీ, లెగ్-బ్రేక్, ఫ్లిప్పర్‌లతో వీక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ సవాల్ కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, రషీద్ యొక్క బౌలింగ్ ఖచ్చితత్వం, నియంత్రణను ప్రదర్శించేందుకు ఒక వేదికగా నిలిచింది.

రషీద్ ఖాన్ బౌలింగ్ నైపుణ్యంరషీద్ ఖాన్ టీ20 క్రికెట్‌లో 650 వికెట్ల మైలురాయిని అందుకున్న మొదటి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన ది హండ్రెడ్ లీగ్‌లో ఓవల్ ఇన్విన్సిబుల్స్ తరపున ఆడుతూ, లండన్ స్పిరిట్‌తో జరిగిన మ్యాచ్‌లో 20 బంతుల్లో కేవలం 11 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శనతో అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఈ సవాల్‌లో రషీద్ తన బౌలింగ్ టెక్నిక్‌ను వివరిస్తూ, బ్యాట్స్‌మెన్‌ను ఎలా




గందరగోళపరచాలనే విషయంపై దృష్టి పెట్టాడు. అతని గూగ్లీలు, వేగవంతమైన డెలివరీలు బ్యాట్స్‌మెన్‌కు చిక్కుముడిగా మారాయి. ఈ సవాల్‌లో అతను తన భుజం చలనం మరియు బంతి స్పిన్‌ను ఎలా సమతుల్యం చేస్తాడో కూడా వివరించాడు. 26 ఏళ్ల రషీద్ ఖాన్ అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఫ్రాంచైజీ లీగ్‌లలో తనదైన ముద్ర వేశాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతూ, అతను తన బౌలింగ్‌తో ఎన్నో మ్యాచ్‌లను ఒంటిచేత్తో గెలిపించాడు. టీ20 క్రికెట్‌లో 478 ఇన్నింగ్స్‌లలో 18.54 సగటుతో 651 వికెట్లు సాధించిన రషీద్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్ సాధించాడు. అంతర్జాతీయ టీ20లలో 96 మ్యాచ్‌లలో 161 వికెట్లు, 114 వన్డేలలో 199 వికెట్లు, మరియు 6 టెస్ట్ మ్యాచ్‌లలో 45 వికెట్లతో అతను అసమాన ప్రతిభను కనబరిచాడు. ఈ బౌలింగ్ సవాల్‌లో రషీద్ తన ప్రత్యేకమైన బౌలింగ్ శైలిని ప్రదర్శించాడు. అతను వేసిన ప్రతి బంతి వీక్షకులను ఆశ్చర్యపరిచింది. అతని ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్, వేగవంతమైన గూగ్లీలు, మరియు ఊహించని స్పిన్‌లు అతన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్ బౌలర్‌లలో ఒకరిగా నిలిపాయి. సవాల్‌లో అతను లక్ష్యాలను కొట్టడంలో చూపిన నైపుణ్యం అభిమానులను "ఎలా సాధ్యం?" అని ఆశ్చర్యపోయేలా చేసింది. రషీద్ ఖాన్ యొక్క ప్రేరణరషీద్ ఖాన్ తన కష్టపడే స్వభావం మరియు నిరంతర అభ్యాసంతో యువ క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. అతను ఒక ఇంటర్వ్యూలో, "సవాళ్లను స్వీకరించడం మరియు ప్రతి మ్యాచ్‌లో నా ఉత్తమ ప్రదర్శనను ఇవ్వడం నా లక్ష్యం" అని పేర్కొన్నాడు.

ఈ బౌలింగ్ సవాల్‌లో కూడా అతను తన లక్ష్యాన్ని సాధించాడు, అభిమానులను, విమర్శకులను ఒకేలా ఆకట్టుకున్నాడు. రషీద్ ఖాన్ యొక్క బౌలింగ్ సవాల్ ప్రదర్శన అతని అసాధారణ ప్రతిభకు, నైపుణ్యానికి నిదర్శనం. అతని స్పిన్ బౌలింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఆకర్షిస్తూ, టీ20 క్రికెట్‌లో అతను సాధించిన రికార్డులు అతన్ని ఒక లెజెండ్‌గా నిలిపాయి.

ఈ సవాల్‌లో అతను చూపిన ప్రదర్శన మరోసారి అతని ఆధిపత్యాన్ని, క్రికెట్ పట్ల అతని అంకితభావాన్ని రుజువు చేసింది. రషీద్ ఖాన్ లాంటి ఆటగాళ్లు క్రికెట్‌కు ఒక వరం, మరియు అతని భవిష్యత్ ప్రదర్శనల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# భారీ ధర పలికిన శుబ్‌మన్ గిల్ జెర్సీ

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తన అద్భుతమైన ఆటతీరుతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సంచలనం సృష్టించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అతను 754 పరుగులతో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. ఈ సిరీస్‌లో అతని నాయకత్వంలో భారత్ 2-2 డ్రా సాధించింది. అయితే, గిల్ యొక్క ప్రభావం మైదానంతోనే పరిమితం కాలేదు. లార్డ్స్ టెస్ట్‌లో అతను ధరించిన సంతకం చేసిన జెర్సీ రెడ్ ఫర్ రూత్ ఛారిటీ వేలంలో రూ. 5.41 లక్షలకు (4,600 పౌండ్లు) అమ్ముడుపోయి రికార్డు సృష్టించింది. శుభ్‌మాన్ గిల్ యొక్క జెర్సీ, ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ లార్డ్స్ టెస్ట్‌లో ధరించిన స్పెషల్ ఎడిషన్ జెర్సీ, గ్రాహం బడ్స్ వేలంలో అత్యధిక ధర పొందిన వస్తువుగా నిలిచింది. ఈ జెర్సీ, "మ్యాచ్-వార్న్ మరియు అన్‌వాష్డ్"గా వర్ణించబడింది, దీనిపై మ్యాచ్ సమయంలో ఏర్పడిన మరకలు స్పష్టంగా కనిపిస్తాయి. "ఈ స్పెషల్ ఎడిషన్ షర్ట్, రూత్ స్ట్రాస్ ఫౌండేషన్‌కు మద్దతుగా ధరించబడింది, ఇందులో అధికారిక భారత టెస్ట్ క్రెస్ట్ ఉంది. గిల్, తన గ్రేస్‌ఫుల్ స్ట్రోక్ ప్లే మరియు ప్రశాంతమైన స్వభావంతో ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ప్రకాశవంతమైన ప్రతిభగా నిలుస్తాడు. ఈ షర్ట్ లార్డ్స్‌లో జరిగిన ఒక చిరస్థాయిగా నిలిచే రోజు నుండి ఒక అరుదైన సేకరణ," అని వేలం వెబ్‌సైట్‌లో వివరించబడింది. ఈ జెర్సీ యొక్క అంచనా ధర 120-150 మధ్య ఉంటుందని భావించగా, అది 4,600కి అమ్ముడుపోవడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఈ వేలంలో గిల్ జెర్సీ అత్యధిక ధర పొందిన జెర్సీగా నిలిచింది, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, జో రూట్, బెన్ స్టోక్స్ వంటి ఆటగాళ్ల జెర్సీలను మించిపోయింది. గిల్ జెర్సీ తర్వాత, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా జెర్సీలు ఒక్కొక్కటి 4,200 (రూ. 4.94 లక్షలు)కు అమ్ముడుపోయాయి. కేఎల్ రాహుల్ జెర్సీ 4,000 (రూ. 4.70 లక్షలు), ఇంగ్లాండ్ ఆటగాడు జో రూట్ జెర్సీ 3,800 (రూ. 4.47 లక్షలు), బెన్ స్టోక్స్ జెర్సీ 3,400 (రూ. 4 లక్షలు)కు వేలం వేయబడ్డాయి. క్యాప్స్ విషయంలో, జో రూట్ సంతకం చేసిన క్యాప్ 3,000




(రూ. 3.52 లక్షలు), రిషబ్ పంత్ క్యాప్ 1,500 (రూ. 1.76 లక్షలు)కు అమ్ముడుపోయాయి. వేలంలో అత్యధిక ధర పొందిన వస్తువు 2019 వరల్డ్ కప్ విజయ క్షణాన్ని చిత్రించిన సాచా జాఫ్రీ కాన్వాస్ పెయింటింగ్, ఇది 5,000 (రూ. 5.88 లక్షలు)కు అమ్ముడుపోయింది. రెడ్ ఫర్ రూత్ వేలం, మాజీ ఇంగ్లాండ్ కెప్టెన్ ఆండ్రూ స్ట్రాస్ భార్య రూత్ స్ట్రాస్ స్మారకార్థం స్థాపించిన రూత్ స్ట్రాస్ ఫౌండేషన్ కోసం నిర్వహించబడింది. రూత్ స్ట్రాస్ 2018లో అరుదైన ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో మరణించారు. ఈ ఫౌండేషన్, క్యాన్సర్‌తో బాధపడుతున్న కుటుంబాలకు మానసిక మద్దతు అందించడం, దుఃఖాన్ని ఎదుర్కొనే కుటుంబాలకు సహాయం చేయడం, అలాగే నాన్-స్మోకర్ ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, పరిశోధనలకు నిధులు సమకూర్చడం లక్ష్యంగా పనిచేస్తుంది. లార్డ్స్ టెస్ట్‌లో ఒక రోజును రెడ్ ఫర్ రూత్ డే గా జరుపుకుంటారు, ఈ సమయంలో ఆటగాళ్లు, అధికారులు, ప్రసారకర్తలు, అభిమానులు ఎరుపు రంగు దుస్తులు ధరించి ఈ ఉద్దేశానికి మద్దతు తెలియజేస్తారు. 2025 జూలై 10 నుండి 27 వరకు జరిగిన ఈ వేలం, డిజిటల్ ధృవీకరణతో కూడిన మ్యాచ్-వార్న్ వస్తువులను ప్రవేశపెట్టడం ద్వారా కొనుగోలుదారులలో విశ్వాసాన్ని పెంచింది. గత ఆరు సంవత్సరాలలో, ఈ ఫౌండేషన్ 3,500 మంది కుటుంబ సభ్యులకు సహాయం అందించి, 1,000 మంది క్యాన్సర్ కేర్ ప్రొఫెషనల్స్‌కు శిక్షణ ఇచ్చింది. శుభ్‌మాన్ గిల్ తన తొలి టెస్ట్ కెప్టెన్సీలో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 754 పరుగులు సాధించాడు, ఇందులో మూడు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ (269, ఎడ్జ్‌బాస్టన్‌లో) ఉన్నాయి. లీడ్స్‌లో సెంచరీతో సిరీస్‌ను ప్రారంభించి, మాంచెస్టర్‌లో మరో సెంచరీతో సిరీస్‌ను ముగించాడు. అతని నాయకత్వంలో భారత్ యువ జట్టుతో సిరీస్‌ను 2-2తో డ్రా చేసింది. ఈ వేలంలో అతని జెర్సీ అత్యధిక ధర పొందడం అతని పెరుగుతున్న ప్రజాదరణను, క్రికెట్ ప్రపంచంలో అతని స్థానాన్ని సూచిస్తుంది. శుభ్‌మాన్ గిల్ యొక్క లార్డ్స్ టెస్ట్ జెర్సీ రూ. 5.41 లక్షలకు వేలం వేయబడటం కేవలం క్రికెట్ సేకరణల విలువను మాత్రమే కాకుండా, రెడ్ ఫర్ రూత్ ఛారిటీ యొక్క గొప్ప ఉద్దేశాన్ని కూడా హైలైట్ చేస్తుంది. గిల్ యొక్క ఆటతీరు, నాయకత్వం, మరియు ఈ ఛారిటీకి అతని సహకారం అతన్ని క్రికెట్ ప్రపంచంలో ఒక సూపర్‌స్టార్‌గా మరియు సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా నిలబెట్టాయి.



# మళ్లీ మైదానంలోకి కోహ్లీ!

టీమిండియా రన్ మెషీన్‌గా పేరు పొందిన విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనకు ముందు తన శిక్షణను ప్రారంభించాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత విరాట్ కోహ్లీ కేవం వన్డే, ఐపీఎల్‌పై మాత్రమే దృష్టి సారిస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు సన్నద్ధమయ్యే క్రమంలో కోహ్లీ తన ప్రాక్టీస్‌ను లండన్‌లో మొదలుపెట్టాడు. గుజరాత్ టైటాన్స్ జట్టు అసిస్టెంట్ కోచ్ నయీమ్ అమీన్ పర్యవేక్షణలు కోహ్లీ ఈ శిక్షణ తీసుకున్నాడు. విరాట్ కోహ్లీ తన శిక్షణా సెషన్‌కు సంబంధించిన ఒక ఫోటోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఆ పోస్టులో "సహాయం చేసినందుకు ధన్యవాదాలు బాయ్.. మిమ్మల్ని కలవడం ఎప్పుడూ ఆనందంగా ఉంటుంది." అంటూ నయీమ్ అమీన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. అమీన్ కూడా కోహ్లీ పోస్ట్‌ను తన అకౌంట్‌లో రీ-షేర్ చేస్తూ.. "మిమ్మల్ని కలిసినందుకు సంతోషంగా ఉంది, బ్రదర్! త్వరలో మళ్లీ కలుద్దాం." అని పేర్కొన్నాడు. కోచ్ నయీమ్ అమీన్ బర్క్‌షైర్, బకింగ్‌హామ్‌షైర్, లండన్‌లలో 'మైటీ విల్లో అకాడమీ'ని నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన సన్‌రైజర్స్ హైదరాబాద్ కోచింగ్ స్టాఫ్‌లో కూడా పనిచేశారు. విరాట్ కోహ్లీతో పాటు భారత ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా గతంలో అమీన్ అకాడమీలో శిక్షణ తీసుకున్నాడు. కోహ్లీ తన టెస్ట్, టీ20 కెరీర్‌కు వీడ్కోలు పలికిన తర్వాత, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్, ఐపీఎల్ మ్యాచ్‌లపైనే దృష్టి పెట్టాడు. ఇప్పటివరకు 302 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో 14,181 పరుగులు సాధించాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025 ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌పై 43 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తమ తొలి ట్రోఫీని గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. కోహ్లీ ఆటను చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే వారు అక్టోబర్ వరకు వేచి ఉండాల్సి ఉంటుంది. వాస్తవానికి భారత్ ఆగస్టులో బంగ్లాదేశ్‌తో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. కానీ బీసీసీఐ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పరస్పర అంగీకారంతో ఈ సిరీస్‌ను సెప్టెంబర్ 2026 వరకు వాయిదా వేశారు. టెస్ట్, టీ20లకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్‌తో మళ్ళీ భారత జట్టులోకి రానున్నారు. ఈ సిరీస్ అక్టోబర్ 19, 23, 25 తేదీలలో పెర్త్ స్టేడియంలో ప్రారంభమవుతుంది.

# చరిత్ర సృష్టించడానికి ఒక్క అడుగు దూరంలో అర్ష్‌దీప్ సింగ్

భారత జట్టుకు వైట్-బాల్ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, ఇప్పుడు ఒక చారిత్రాత్మక రికార్డుకు చేరువలో ఉన్నారు. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో జట్టులో భాగమైనప్పటికీ ఈ లెఫ్ట్-ఆర్మ్ పేసర్ ఇంకా టెస్టుల్లో అరంగేట్రం చేయలేదు. అయితే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే ఆసియా కప్ 2025లో ఈ అరుదైన రికార్డును సాధించే అవకాశం ఉంది. అర్ష్‌దీప్ సింగ్ ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో 99 వికెట్లు సాధించారు. ఇంకొక వికెట్ తీస్తే టీ20 ఫార్మాట్‌లో 100 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తారు. ఈ ఏడాది ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది కాబట్టి, ఈ రికార్డును టోర్నమెంట్ ప్రారంభ దశలోనే సాధించే అవకాశం ఉంది. 25 ఏళ్ల అర్ష్‌దీప్ సింగ్ టీ20 క్రికెట్‌లో తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా ఇటీవల ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2024లో అతను అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. 17 వికెట్లు తీసి టోర్నమెంట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచారు. పవర్‌ప్లే, డెత్ ఓవర్లలో కీలకమైన బౌలింగ్ వేయగల అతని కెపాసిటీ అతన్ని భారత జట్టుకు ఒక మంచి బౌలర్‌గా మార్చింది. టీ20 క్రికెట్‌లో భారత బౌలర్లలో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నారు. హార్దిక్ పాండ్యా 94 వికెట్లతో మూడో స్థానంలో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే, న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ 164 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నారు. 2024 సంవత్సరం నుంచి టీ20 క్రికెట్‌లో డెత్ ఓవర్లలో (చివరి ఓవర్లలో) అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో టీమిండియా బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతను 18 ఇన్నింగ్స్‌లలో 18 వికెట్లు తీసి ఈ రికార్డును సాధించాడు. బంగ్లాదేశ్‌కు చెందిన టస్కిన్ అహ్మద్ 18 ఇన్నింగ్స్‌లలో 17 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. మరొక బంగ్లాదేశ్ బౌలర్ ముస్తఫిజుర్ రెహ్మాన్ 20 ఇన్నింగ్స్‌లలో 15 వికెట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంకకు చెందిన మహీష్ తీక్షణ 15 ఇన్నింగ్స్‌లలో 10 వికెట్లతో ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు.



ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 5న ప్రారంభమై, సెప్టెంబర్ 28న ముగుస్తుంది. ఈ టోర్నమెంట్‌లో అర్ష్‌దీప్ ఈ రికార్డును మాత్రమే కాకుండా, మరిన్ని వికెట్లు తీసి తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తున్నారు.

# త్వరలోనే వన్డేలకు రోహిత్ శర్మ, కోహ్లీ రిటైర్మెంట్!

ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా? తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్-కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. .టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది. ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత, %దీజజ×% అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం. ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు. ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని




వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది. వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.




## కే రాంప్ నుంచి పాట విడుదల

యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కే రాంప్. హాస్య మూవీస్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాను రాజేశ్ దండా నిర్మిస్తుండగా.. జైన్స్ నాని దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. మలయాళ బ్యూటీ 'యుక్తి తరేజా' ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకి చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ ఓనం పాటను విడుదల చేశారు మేకర్స్. 'ఇన్‌స్టా ఆపేశాను.. ట్విటర్ మానేశాను..' సోషల్ మీడియా నేపథ్యంలో సాగిన ఈ పాట ప్రస్తుతం వైరల్‌గా మారింది.



## మాస్ రవితేజ టీజర్ వచ్చేసింది..

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.





## హ్యాపీ బర్త్‌డే బావ గారూ..

### మహేశ్‌కుమార్ పుట్టిన శుభాకాంక్షలు

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు నేడు 50వ వసంతంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా విషెస్ వెల్లువెత్తుతున్నాయి. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబుకు ఆయన మరదలు, ప్రముఖ నటి శిల్పా శిరోద్కర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు బావగారు. మీ మంచితనంతో మాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటారు. ప్రతి సంవత్సరం మీకు ఇలాగే మంచి జరగాలని కోరుకుంటున్నాను. లవ్ యూ అంటూ శిల్పా రాసుకోచ్చింది. దీనితో పాటు ఒక ఫొటోను జత చేసింది. ఇక శిల్పా పోస్ట్ చేసిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## మహేష్ అభిమానులకు కృతజ్ఞతలు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆయన నటిస్తున్న ఎస్ఎస్ఎంబీ29 ప్రాజెక్ట్ నుంచి అప్‌డేట్ రాబోతున్నట్లు అందరూ ఎదురుచూసిన విషయం తెలిసిందే. అభిమానులు ఎదురుచూసినట్లే రాజమౌళి ఈ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా మూవీ లవర్స్‌ని, మహేశ్ బాబు అభిమానులను ఉద్దేశించి ఒక లెటర్‌ను విడుదల చేశాడు. సినీ ప్రియులకు, మహేష్ బాబు అభిమానులకు నమస్కారం. ఎస్ఎస్ఎంబీ29 ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించి చాలా కాలం అయ్యింది. ఈ సినిమా గురించి తెలుసుకోవాలని మీరు చూపిస్తున్న ఆసక్తికి ధన్యవాదాలు. అయితే ఈ ప్రాజెక్ట్ భారీ స్థాయిలో తెరకెక్కబోతుంది కాబట్టి.. కేవలం కొన్ని ఫోటోలు లేదా ప్రెస్ మీట్లతో దీని గురించి పూర్తి వివరాలు చెప్పడం సాధ్యం కాదు. దీన్ని భారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడనివిధంగా ఈ చిత్రం ఉండబోతుంది. మీ సహనానికి ధన్యవాదాలు అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు.



## నిహారిక ఎమోషనల్ పోస్ట్

మెగా డాటర్ నిహారిక కొణిదెలకు ఇది రాఖీ పౌర్ణమి సమ్ థింగ్ స్పెషల్. ఎందుకంటే ఆమెకు ఇది డబుల్ ట్రీట్ ను అందించిన రోజు. పెదనాన్న మెగా స్టార్ చిరంజీవి కొడుకు రామ్ చరణ్‌తోనూ, సొంత అన్న వరుణ్ తేజ్ (తోనూ నిహారిక ఫోటోలను పెడుతూ తన మనసులోని మాటలను ఎమోషనల్ గా పోస్ట్ చేసింది. ఈ రాఖీ పండగ తనకు మరింత ప్రేమను అందిస్తోందని నిహారిక పేర్కొంది. తనకు ఎల్లప్పుడు అన్నయ్య చెర్రీ, వరుణ్ ఇద్దరూ వన్ స్టాప్ సొల్యూషన్స్ అని మనసులో మాట చెప్పింది. ఆ అన్నలిద్దరికీ చెల్లిగా అనిపించుకోవడం గ్రేట్ గా ఉంటుందని నిహారిక పేర్కొంది. ఇక ఈ రక్షాబంధన్ రోజునే నిహారిక మరో గుడ్ న్యూస్ ను గుర్తు చేసుకుంది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్ట్ 9వ తేదీనే నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా జనం ముందుకు వచ్చింది. అందరూ కొత్తవాళ్ళతో ఆమె నిర్మించిన ఈ సినిమా కమర్షియల్ గా సక్సెస్ కావడమే కాకుండా అవార్డుల పంటనూ పండించింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గద్దర్ అవార్డులలోనూ రెండింటిని ఈ సినిమా గెలుచుకుంది. ఉత్తమ జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అలానే ఉత్తమ నూతన చిత్ర దర్శకుడిగా యదువంశీ గద్దర్ అవార్డు ను అందుకున్నారు. రివార్డులు, అవార్డులు తన చిత్రానికి దక్కడంతో నిహారిక వెంటనే మరో సినిమాకు శ్రీకారం చుట్టింది.




## వార్ 2 కొత్త ప్రోమో రిలీజ్

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్,బీటౌన్ స్టార్ హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. టీజర్, ట్రైలర్ విడుదలతోనే ఈ సినిమా పట్ల భారీ ఉత్సాహం సృష్టించిన మేకర్స్, ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం ఆగస్ట్ 14న భారీ ఆశల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో, ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో 'వార్ 2' ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు సమాచారం. అంతే కాకుండా, ఇప్పటికే బుక్ మై షోలో 'వార్ 2'కి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని ప్రకటిస్తూ ఎన్టీఆర్ ఒక ఆసక్తికరమైన వీడియోను అభిమానులతో పంచుకున్నారు.

## ఓటీటీలోకి 'కింగ్డమ్' మూవీ..

రెండు వారాల కిందట రిలీజైన కింగ్‌డమ్ సినిమాకు ఆహా, ఓహో అనే టాక్ రాలేదు కానీ.. ఎబో యావరేజ్‌గా నిలిచిపోయింది. విజువల్ పరంగా మాత్రం ఔవుట్ స్టాండింగ్ అనిపించింది. రివ్యూలు ఎలా వచ్చినా.. కలెక్షన్లు విషయంలో మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. కాసుల వర్షం కురిపిస్తుంది. తొలి మూడు రెండు రోజుల్లోనే రూ.50 కోట్ల మార్క్ దాటేసిన ఈ సినిమా.. 10 రోజుల్లో రూ.80 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించింది. అంటే.. షేర్ రూపంలో చూసుకుంటే, ఇప్పటివరకు కింగ్డమ్ సినిమాకు రూ.42 కోట్లకు పైగా షేర్ కలెక్షన్లు వచ్చాయి. 10వ రోజు ఈ సినిమా 1 కోటి 60 లక్షలకు పైగా గ్రాస్‌ను కలెక్ట్ చేసింది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు వరల్ట్ వైడ్‌గా రూ.53 కోట్ల వరకు థియేట్రికల్ బిజినెస్ జరిగింది.బ్రేక్ ఈవెన్ కోసం ఈ సినిమా అక్షరాల రూ.54 కోట్లు కొల్లగొట్టాల్సి ఉంటుంది. ఇక ఇప్పటివరకు ఈ సినిమాకు




రూ.42 కోట్లకు పైగానే షేర్ వచ్చాయి. మరో రూ.12 కోట్లు రాబడితే ఈ సినిమా క్లీన్ హిట్టవుతుంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లో కూడా ఈ సినిమా సత్తా చాటుతోంది. కేరళలో 1 కోటి రూపాయల గ్రాస్ వసూళ్లు సాధించింది. నాన్ మలయాళ వెర్షన్ లో కోటి రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఏకైక సినిమాగా కింగ్డమ్ రికార్డ్ క్రియేట్ చేసింది. కేరళలో కింగ్డమ్ సినిమాకు వస్తున్న వసూళ్లు తమను సర్‌ప్రైజ్ చేస్తున్నాయని ఇటీవల నిర్మాత నాగవంశీ చెప్పారు.క ఇదిలా ఉంటే.. ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ దక్కించుకుంది. కాగా.. ఈ సినిమా ఓటీటీలో ఆగస్టు 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు జోరుగా వార్తలు అందుకుంటున్నాయి. థియేటర్‌లో సినిమా ఇంకా రన్ అవుతుండగానే.. ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ బయటకు రావడం అందిరకీ ఆశ్చర్యాన్ని గురి చేస్తుంది. మరి నిజంగానే చెప్పిన డేట్‌కు కింగ్డమ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుందా? లేదంటే.. 8 వారాల తర్వాత స్ట్రీమింగ్ అవుతుందా అనేది తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## కియారా అద్వానీ బికినీకి కత్తెర..

**బాలీవుడ్ లో రూపుదిద్దుకున్న భారీ యాక్షన్ ఫిల్మ్ వార్ 2 కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా అని వెయిటింగ్ లో ఉన్నారు. కాగా మరో 3 రోజుల్లో ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా విడుదల కాబోతోంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో వార్ 2 మేకర్స్ కు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ వల్ల బిగ్ షాక్ తగిలింది. సినిమాను సెన్సార్ కు పంపించడంతో బోర్డు సభ్యులు షాకింగ్ గా స్పందించారు. ఆ వివరాల్లోకి వెళితే..**

బాలీవుడ్ స్టార్ హీరోయిన్, టాలెంటెడ్ నటి కియారా అద్వానీ వార్ 2 చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ గ్రీక్ గార్డ్ హృతిక్ రోషన్ సరసన నటించింది. మరి కొద్ది రోజుల్లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ ను జోరుగా నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో విడుదల చేసిన ట్రైలర్ లో కియారా అద్వానీ బికినీ లుక్ లో దర్శనమిచ్చి సెన్సేషన్ గా మారింది. దాంతో ఆమె గ్లామర్స్ సీక్వెన్స్ పై తెగ చర్చ జరిగింది. అయితే తొలిసారిగా కియారా అద్వానీ ఇలా టూపీస్ డ్రెస్ లో కనిపించడం సినిమాపై చర్చకు తావిచ్చింది.ఇక సినిమా విడుదల సమయం దగ్గర పడుతుండటంతో మేకర్స్ వార్ 2 చిత్రానికి సంబంధించిన సెన్సార్ పనులను ప్రారంభించారు. సర్టిఫికెట్ కోసం అప్లై చేయగా షాకింగ్ రిప్లై వచ్చింది. సినిమాలో గ్లామర్ ఎట్రాక్షన్ గా ఉన్న కియారా అద్వానీ బికినీ లుక్ పై సెన్సార్ బోర్డు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కియారా అద్వానీ బికినీ సీక్వెన్స్ ను 50 శాతానికి పైగా కత్తిరించారు. అయితే కియారా అద్వానీ బికినీలో మొత్తం 18 సెకండ్లు మాత్రమే కనిపిస్తుందంట.ఇక దాన్ని 9 సెకండ్లకే తగ్గించాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఆదేశించింది. దీంతో ప్రస్తుతం ఆ సీన్లను లేపేసే పనిలో వార్ 2 నిమగ్రమై ఉంది. అయితే కియారా అద్వానీ బికీన్ పోర్షన్ కట్ అవడంతో గ్లామర్ ట్రీట్ మిస్ అయ్యిందని ఫిల్మ్ లవర్స్ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక కియారా వార్ 2లో యాక్షన్ స్టంట్స్ తో అదరగొడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ట్రైలర్ కట్ కియారా అద్వానీకి అభిమానులకు సినిమాపై హైప్ ను పెంచేసింది. 2019లో వచ్చిన వార్ చిత్రానికి సీక్వెల్ గా వార్ 2 రూపుదిద్దుకుంది. యష్ రాజ్ ఫిల్మ్ బ్యానర్ లో స్పై యూనివర్స్ లో భాగంగా భారీ యాక్షన్ తో వార్ 2 చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. గ్లోబల్ స్టార్, యంగ్ టైగర్, జూనియర్ ఎన్టీఆర్ విలన్ గా నటించారు. 400 కోట్ల బడ్జెట్ తో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 14న వరల్డ్ వైడ్ గా విడుదల కాబోతోంది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756